# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్

శుక్రవారం | 7 మార్చి 2025 | పేజీలు 8




సర్కిల్-26 సిద్దివినాయక నగర్‌లో అక్రమ నిర్మాణం సీజ్..

- జీహెచ్ఎంసి సర్కిల్-26 సూరారం సిద్దివినాయక నగర్‌లో కూల్చివేతలు..
- కూల్చివేయొద్దని అధికార పార్టీకి చెందిన ఓ చోటా నాయకుని సిఫార్సు..
- రెండు అక్రమ నిర్మాణాలతో చర్యలు చాలించిన జీహెచ్ఎంసి అధికారులు..
- "పెన్ పవర్" దినపత్రికలో గత "ఫిబ్రవరి" 17న "బల్దియాలో బడాచోరులు" శీర్షిక..
- స్పందించిన గాజులరామారం జీహెచ్ఎంసి సర్కిల్-26 టౌన్‌ప్లానింగ్ అధికారులు..
- "టాస్క్ ఫోర్స్ టీమ్‌తో వెళ్ళి కూల్చివేతలు చేపట్టిన జీహెచ్ఎంసి.. 2 నిర్మాణాలు సీజ్..
- బండషాపు వ్యాపారి అక్రమ నిర్మాణంలో గోడలు మాత్రమే కూల్చివేత..?
- మరో నిర్మాణంలో స్లాబులు గ్యాస్ కట్టర్‌లతో కూల్చేసిన అధికారులు..
- చర్యలకి "స్పీకింగ్ ఆర్డర్" జారీచేసిన ఓ అక్రమ కట్టడంలో హాస్టల్ నిర్వహణ..
- కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళినా ప్రమాదకర అక్రమ నిర్మాణంపై.. నేటికీ చర్యలు శూన్యం..
- మున్సిపల్ ఉప కమిషనర్, టౌన్‌ప్లానింగ్ అధికారితో చర్యల ప్రస్తావనపై సైలెంట్..

# సిద్దివినాయక నగర్‌లో...
# జీహెచ్ఎంసి కూల్చివేతలు

- రెండు కొత్త నిర్మాణాలు కూల్చివేసి.. సీల్ వేసిన టౌన్‌ప్లానింగ్..
- హాస్టల్ నిర్వహణలో ఉన్న "ఐదంతస్తుల" అక్రమ నిర్మాణంపై అధికారుల ఉదాసీనత..

పెన్ పవర్ ఎక్స్‌క్లూజివ్ ఎఫెక్ట్

జీహెచ్ఎంసిలో శాశ్వత చర్యలు తీసుకున్న దాఖలాలు చాలా అరుదు.. టిజి-బిపాస్ మున్సిపల్ చట్టం సరైనదే అయినప్పటికీ..! అధికారులు అందులో లోపాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు..జీహెచ్ఎంసి చరిత్రలో ఇప్పటి వరకు సీజ్ చేసిన అక్రమ నిర్మాణాలు తాత్కాలిక చర్యలు గానే ఉన్నాయి.. నాలుగు రోజులు గడిస్తేచాలు..! పనికిమాలిన కొందరి సిఫార్సులతో, అధికారులకు ముడుపులు చెల్లించి పనులు పూర్తి చేసుకోవడం కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ళ ఆనవాయితీ.. ఉదాహరణకు కుత్బుల్లాపూర్ సర్కిల్-25 సుచిత్ర రోడ్డులో ఫాక్స్‌సాగర్ నాలాపై మార్వాడీ అక్రమ నిర్మాణం ప్రత్యక్ష సాక్ష్యం.. గాజులరామారం సర్కిల్-26 సిద్దివినాయక నగర్‌లో అశోక్ అనే వ్యక్తికి సంబంధించిన "ఐదంతస్తుల" అక్రమ కట్టడానికి స్పీకింగ్ నోటీసులు జారీచేసిన.. జీహెచ్ఎంసి అధికారులు.. లంచాలు పుచ్చుకుని చర్యలకు దూరంగా ఉంటున్నారని తేటతెల్లం అయింది.. అధికారుల నిర్వాహకంతో..! ఎలాంటి అనుమతులు లేవని నోటీసులు జారీచేసిన ఒక ప్రమాదకర నిర్మాణంలో "ఆడపిల్లల హాస్టల్" నిర్వహిస్తుండటం విశేషం.. సిద్ది వినాయక నగర్‌లో ఓ బండల వ్యాపారికీ చెందిన అక్రమ నిర్మాణానికి వత్తాసు పలుకుతూ ఓ జర్నలిస్టు మేనేజ్ చేస్తున్నట్లు సమాచారం.. ఈ వ్యవహారంలో దాదాపు రూ.4 లక్షలు ఒప్పందం కుదుర్చుకున్నట్లు వినికిడి..? నిప్పుల మీద నీళ్ళు చల్లినట్లు అప్పుడప్పుడు ఇలా ఒకటి రెండు కట్టడాలపై ఫోటోషూట్ చర్యలు చేపట్టడం జీహెచ్ఎంసి అధికారులకు కొత్తేమి కాదని..! ముడుపులు పుచ్చుకున్న వాటిపై దృష్టి మరల్చేందుకే ఇలాంటి చర్యలు అంటూ, పలువురు విమర్శిస్తున్నారు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మార్చి 6:

-2లో



కూల్చివేతలకు వెళ్ళిన డిమాలిషన్ టీమ్‌తో సర్కిల్-26 టౌన్‌ప్లానింగ్ అధికారి తుల్జాసింగ్..



పెన్ పవర్
తెలంగాణ రౌండప్
బల్దియాలో... బడా చోరులు..?



సిద్దివినాయక నగర్‌లో సింహాచలం అక్రమ కట్టడంలో గోడలు కూల్చివేత..

# ఇరిగేషన్ అధికారులపై చర్యలకు..
# అడిషనల్ కలెక్టర్‌కి ఫిర్యాదు..

## కోమటికుంట చెరువులో వాసవి కన్‌స్ట్రక్షన్, ఇరిగేషన్ సహకారమే:సతీష్..

- బాచుపల్లి కోమటి కుంట చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్‌లో వాసవి కన్‌స్ట్రక్షన్ టవర్‌లపై..
- గతంలోనే పోలీసు కేసులు, నిర్మాణాలు చేపట్టవద్దని హెచ్ఎండిఏ ఆదేశాలు..
- హైకోర్టులో రిట్‌పిటిషన్ దాఖలు.. డబ్ల్యు.పి నెం. 35954/2024..
- ఎలాంటి ఎన్‌ఓసి ఇవ్వరాదని అడిషనల్ కలెక్టర్‌కి పూర్తి ఆధారాలతో ఫిర్యాదు..
- నీటిపారుదల అధికారులు తప్పుడు నివేదికను కలెక్టర్‌కి సమర్పించారని ఆరోపణ.



-3లో

# ఫ్యూచర్ సిటీకి 30వేల ఎకరాలు,
# కొత్త బోర్డు, 90 పోస్టులు

హైదరాబాద్ పెన్ పవర్:సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ సమావేశం ముగిసింది. గురువారం (మార్చి6) నిర్వహించిన ఈ సమావేశం దాదాపు ఆరు గంటలపాటు సాగింది. ఈ సమావేశంలో

-4లో



# సిద్దివినాయక నగర్‌లో.. జీహెచ్ఎంసి కూల్చివేతలు..




సిద్దివినాయక నగర్‌లో మరో అక్రమ నిర్మాణం సీజ్ చేసిన అధికారులు..




స్పీకింగ్ ఆర్డర్ ఇచ్చిన నిర్మాణంలో హాస్టల్ నిర్వహణ.. రెండు నిర్మాణాల నడుమ సెట్‌బ్యాకులు శూన్యం..

## రెండు అక్రమ కట్టడాల కూల్చివేసి సీజ్ చేసిన టౌన్‌ప్లానింగ్..

గాజులరామారం సర్కిల్-26 పరిధిలోని సూరారం డివిజన్ సిద్దివినాయక నగర్‌లో జీహెచ్ఎంసి అధికారులు రెండు అక్రమ కట్టడాలను కూల్చివేసి సీజ్ చేశారు.. "పెన్ పవర్" దినపత్రికలో గత (ఫిబ్రవరి) నెల 17న "బల్దియాలో.. బడా చోరులు" అన్న శీర్షికకి గాజులరామారం జీహెచ్ఎంసి సర్కిల్-26 టౌన్‌ప్లానింగ్ అధికారులు స్పందించారు.. జీహెచ్ఎంసి టాస్క్ ఫోర్స్ అధికారులతో కలిసి టౌన్‌ప్లానింగ్ అధికారి తుల్జాసింగ్ ఆద్వర్యంలో గురువారం సిద్దివినాయక నగర్‌లోని సింహాచలం అనే బండల వ్యాపారికి చెందిన (ఓ జర్నలిస్టు అండ ఉన్న) అక్రమ నిర్మాణంలో గోడలు మాత్రమే కూల్చివేసిన జీహెచ్ఎంసి అధికారులు.. పద్మ అనే మరో మహిళకు చెందిన అక్రమ నిర్మాణంలో మాత్రం స్లాబులను గ్యాస్ కట్టర్‌లతో కూల్చివేసినట్లు సమాచారం.. ఏదిఏమైనప్పటికీ పలుకుబడితో చర్యలే లేకుండా ఉన్న నిర్మాణాలు ఉండగా..! సిఫార్సులు ఉన్న కట్టడాలపై చర్యల తీవ్రతలో పక్షపాత ధోరణి ఉంటుందని నిరూపిస్తున్నారు..

## నోటీసులు ఇచ్చిన నిర్మాణం.. కూల్చి వేసేది ఎప్పుడు..?

గాజులరామారం సర్కిల్-26 సూరారం 129 డివిజన్ పరిధి సిద్దివినాయక నగర్‌లోనూ ఓ అక్రమ నిర్మాణానికి "షోకాజు నోటీసులు-స్పీకింగ్ ఆర్డర్" జారీచేసిన ఐదంతస్తుల అక్రమ కట్టడానికి.. ఓ మాజీ ప్రజాప్రతినిధి ద్వారా, సుమారు రూ.5 లక్షలకు భేరం కుదుర్చుకున్నట్లు సమాచారం.. స్పీకింగ్ ఆర్డర్ జారీచేసిన నిర్మాణం యధేచ్ఛగా పూర్తిచేస్తున్నారని సంబంధిత టౌన్‌ప్లానింగ్ అధికారులకు, సర్కిల్-26 ఉప కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళగా.. టాస్క్ ఫోర్స్ కమిటీకి పంపిండం వరకే తమ పని అంటూ కితాబిచ్చారు.. ప్రమాదకర సంబంధిత అక్రమ కట్టడంలో "గర్ల్స్ హాస్టల్" నిర్వహిస్తుండటం విశేషం.. మున్సిపల్ చట్టాలను కాలరాస్తూ ధనార్జనే ధ్యేయంగా, అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడానికి జీహెచ్ఎంసి కార్యాలయాలు వేదికగా మారాయని సర్వత్రా విమర్శలు వస్తున్నాయి..



మరో అక్రమ నిర్మాణంలో గ్యాస్ కట్టర్‌లతో స్లాబుల కూల్చివేత..

- **మొదటి పేజి తరువాయి**

చట్టం తెలిసిన ఉప కమిషనర్ ఒకరైతే..! అక్రమార్కులకు ఎలా సహకరించాలో ఆరితేరిన టౌన్‌ప్లానింగ్ అధికారుల మెలకువలతో.. గాజులరామారం జీహెచ్ఎంసి సర్కిల్-26లో అక్రమ నిర్మాణాల పర్వం, "మూడు పువ్వులు ఆరు కాయలు" అన్న చందంగా కొనసాగుతున్నాయి.. పార్కు స్థలం ఆక్రమించి నిర్మించారని 2021లో జీహెచ్ఎంసి టాస్క్ ఫోర్స్ కూల్చివేసిన అక్రమ కట్టడానికి.. పునర్నిర్మాణంలో సర్కిల్-26 అధికారులు బరితెగించి సహకరించారు.. సిద్దివినాయక నగర్‌లో "షోకాజ్ నోటీసులు-స్పీకింగ్ ఆర్డర్" జారీచేసిన (అనుమతుల్లేని) ఐదంతస్తుల అక్రమ నిర్మాణానికి చర్యలు లేకుండా రూ.5 లక్షలు దక్షిణ పొందినట్లు ఓ సమాచారం..? అందుకే జీహెచ్ఎంసి సర్కిల్-26 అధికారుల సౌజన్యంతో కూల్చివేతలకు నోటీసులు ఇచ్చిన అదే ప్రమాదకర అక్రమ భవనంలో..! నేడు ఆడపిల్లల (గర్ల్స్) హాస్టల్ నిర్వహణ సాఫీగా కొనసాగడంలో.. అంతా జీహెచ్ఎంసి అధికారుల పుణ్యమే..! అగ్ని ప్రమాదం సంభవిస్తే..! చుట్టూ నాలుగు ఇళ్ళకు అంటుకునే విధంగా ప్రమాదకరంగా నిర్మించారు.. సెట్‌బ్యాకుల అంటే ఏంటో..? పర్మిషన్‌లో ఎందుకు చూపిస్తారో అవగాహన లేని అధికారులు గాజులరామారం సర్కిల్-26 టౌన్‌ప్లానింగ్‌లో విధుల్లో ఉండటం గమనార్హం.

సూరారం విలేజ్‌కి వెళ్ళేదారిలో సర్వే నెంబర్ 115 లో రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ నిర్మాణానికి గాజులరామారం టౌన్‌ప్లానింగ్ అధికారులు సహకరించడం విశేషం..అసలు అనుమతులు ఉన్నాయో లేవో కూడా సందేహమేనని స్థానికులు ఆరోపిస్తున్నారు..

## సూరారం సర్వే నెంబర్ 115లో కమర్షియల్ నిర్మాణం..



రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ కాంప్లెక్స్..

గాజులరామారం జీహెచ్ఎంసి సర్కిల్-26 పరిధి సూరారం గ్రామ సర్వే నెంబర్ 115 లో కోటేశ్వరరావు అనే బిల్డర్ రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మిస్తూ షాపులు అద్దెకు ఇవ్వబడును అంటూ ఫ్లెక్సీ పెట్టడం విశేషం.. జీహెచ్ఎంసి అధికారులను ప్రసన్నం చేసుకుంటే ఇలా అక్రమ కట్టడాలు ఏవైనా సాధ్యమేనని ఈ కమర్షియల్ నిర్మాణంతో తేటతెల్లం అవుతుంది..




కమర్షియల్ షాపులు అద్దెకు ఇవ్వడానికి బిల్డర్ కోటేశ్వరరావు ఫ్లెక్సీ..

- బాచుపల్లి కోమటి కుంట చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్‌లో వాసవి కన్‌స్ట్రక్షన్ టవర్‌లపై..
- గతంలోనే పోలీసు కేసులు, నిర్మాణాలు చేపట్టవద్దని హెచ్‌ఎండిఏ ఆదేశాలు..
- హైకోర్టులో రిట్‌పిటిషన్ దాఖలు.. డబ్ల్యు.పి నెం. 35954/2024..
- ఎలాంటి ఎన్‌ఓసి ఇవ్వరాదని అడిషనల్ కలెక్టర్‌కి పూర్తి ఆధారాలతో ఫిర్యాదు..
- నీటిపారుదల అధికారులు తప్పుడు నివేదికను కలెక్టర్‌కి సమర్పించారని ఆరోపణ.



మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్‌కి ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఫిర్యాదు..

# ఇరిగేషన్ అధికారులపై చర్యలకు.. అడిషనల్ కలెక్టర్‌కి ఫిర్యాదు..

## కోమటికుంట చెరువులో వాసవి కన్‌స్ట్రక్షన్, ఇరిగేషన్ సహకారమే:సతీష్..

చెరువుల పరిరక్షకులే బక్షకులుగా మారుతున్నారా..? ఈ వ్యవహారంలో కస్టోడియన్‌గా ఉన్న రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కూడా లేకపోలేదు.. చెరువులు చెర బట్టడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ నేతలు కీలక పాత్ర పోషించగా..! కలెక్టర్ స్థాయి అధికారులు సైతం తానా తందాన అంటూ వ్యవహరించారు.. దాని ఫలితమే ఈ చెరువులు, కట్టుకాలువలు, చారిత్రక నాలాలపై అక్రమ నిర్మాణాల బాగోతం ఇప్పటికీ కొనసాగుతున్నాయి.. మూడు సార్లు గెలిచాం, నాలుగు సార్లు గెలిచామని గొప్పలు చెప్పుకునే శాసన సభ్యులు దీనికి ఏం సమాధానం చెబుతారు.. 125 ఏళ్ళ చరిత్ర ఉన్న ఫాక్స్‌సాగర్ చెరువు నాలాపై సుచిత్ర రోడ్డులో "తిరుమల హైట్స్" అండ్ బిల్డర్ శ్రీదర్ నిర్మించిన అక్రమ నిర్మాణాలు కూడా ఇరిగేషన్, జీహెచ్ఎంసి శాఖల చగొండి అధికారులకు నిదర్శనం.. చెరువులు, నాలాలను అమ్ముకోవడానికేనా సంబంధిత శాఖలను నియమించింది..? ప్రజల సొమ్మును వేతనాలుగా పొందుతూ, ప్రజల ఆస్తులను అక్రమార్కులకు కట్టబెట్టేందుకేనా విధులు..


**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మార్చి 6:**




కోమటి కుంట చెరువులో వాసవి కన్‌స్ట్రక్షన్ 8, 9 బ్లాక్‌లు..

### జాయింట్ సర్వేకు విరుద్దంగా నివేదిక..

ఇరిగేషన్ అధికారులు 2023లో నిర్వహించిన జాయింట్ సర్వే రిపోర్ట్‌కి (ఏప్రిల్ అండ్ సెప్టెంబర్) విరుద్ధంగా నివేదిక ఇవ్వడంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి.. సంబంధిత అధికారులపై, వాసవి కన్‌స్ట్రకన్‌ప చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సతీష్ డిమాండ్ చేశారు.. వాసవి కన్‌స్ట్రకన్  ఎఫ్‌టిఎల్‌లో ఆక్రమణకు గురైన ఎకరం స్థలం మరొకచోట బదిలీ చేసే అధికారం ఎవరికి లేదని సతీష్ పేర్కొన్నారు.. వాసవి కన్‌స్ట్రకన్‌కి నష్టపరిహారం కింద ఇచ్చే భూమి సంబంధిత సైట్‌లో లేదని, ఎఫ్‌టిఎల్ కోఆర్డినేట్స్ వాసవి అనుకూలంగా ఎందుకు మార్చారని ప్రశ్నించారు..? గత రెండు సర్వేలలో చెరువు ఎఫ్‌టిఎల్‌లోనే 8, 9 బ్లాక్‌లు నిర్మించినట్లు స్పష్టంగా పేర్కొన్నారు.. కాబట్టి, తక్షణమే వాసవి కన్‌స్ట్రకన్ 8 9 బ్లాక్‌లపై చట్టరీత్యా చర్యలు తీసుకొని, చెరువును పునరుద్ధరించి ప్రజా అవసరాలకు వినియోగించాలని సతీష్ కోరారు.. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్ ,అరుణ్ రావు, మాధవరావు ,శ్యాం పాల్గొన్నారు..







### గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికార దుర్వినియోగం..

ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ వాసవి కన్‌స్ట్రకన్ సంస్థకు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికార దుర్వినియోగం చేస్తూ చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌ను ఆక్రమించుకొని, అక్రమ నిర్మాణాలు చేపట్టడంలో పోలీస్ కేసులు నమోదు చేశారని.. 8,9 బ్లాక్‌లలో నిర్మాణాలు చేపట్టొద్దని, కలెక్టర్ పూర్తి వాస్తవాలతో ఎఫ్‌టిఎల్ కబ్జాలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం చర్యలు తీసుకోవచ్చని సూచించినప్పటికీ..! దీన్ని ఆసరాగా చేసుకుని వాసవి కన్‌స్ట్రక్షన్‌కి లాభం చేకూర్చడానికి 2019లో ఎఫ్‌టిఎల్ కోఆర్డినేట్స్ మారుస్తూ, 2023లో ఇరిగేషన్  తయారు చేసిన నూతన మ్యాప్‌ను జతపరుస్తూ..! కలెక్టర్ కార్యాలయానికి సమర్పించడం చూస్తేనే అధికారుల కమిట్‌మెంట్ స్పష్టమవుతుంది..

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి మండలం కోమటి కుంట చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లో.. వాసవి కన్‌స్ట్రకన్ అక్రమ నిర్మాణాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న ఇరిగేషన్ అధికారులపై.. చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్‌కి గురువారం ఫిర్యాదు చేశారు.. కోమటి కుంట చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లో నిర్మాణాలు ఉన్నందున ఎలాంటి ఎన్‌ఓసి ఇవ్వొద్దని పూర్తి ఆధారాలతో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు..బాచుపల్లి కోమటికుంట చెరువులో వాసవి కన్‌స్ట్రకన్ 8, 9 బ్లాక్‌లు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలపై గతంలోనే పోలీస్ కేసులు నమోదుపై అడిషనల్ కలెక్టర్ దృష్టికి సతీష్ తీసుకెళ్ళారు.. ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని హెచ్‌ఎండిఏ ఉత్తర్వులు, హైకోర్టులో రిట్‌పిటిషన్ నెంబర్. 35954/2024 దాఖలు చేసినట్లు తెలిపారు..



వాసవి వెంచర్‌లో కోమటి కుంట చెరువు ఉన్నట్లు స్పష్టమైన ఆధారాలు.

### కలెక్టర్‌కి తప్పుడు నివేదికలు సమర్పించారు..

కోమటి కుంట చెరువు కబ్జాలో వాసవి కన్‌స్ట్రక్షన్ సంస్థకు.. కలెక్టర్, ఇరిగేషన్ ఎన్‌ఓసి ఇచ్చిన తర్వాతనే నిర్మాణాలు చేపట్టాలని.. కోర్టు ఉత్తర్వుల ఉన్నందున వాసవి కన్‌స్ట్రక్షన్‌కి లబ్ధి చేకూర్చడానికి ఇటీవలే ఇరిగేషన్ కొత్తగా వచ్చిన ఉన్నత స్థాయి అధికారులు ఎఫ్‌టిఎల్ మ్యాపుల్లో డాటను వక్రీకరించి, తప్పుడు రిపోర్ట్‌ను కలెక్టర్ కార్యాలయంలో సమర్పించడంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, వాసవి కన్‌స్ట్రక్షన్ సంస్థపై, అధికారులపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్‌కి గురువారం ఫిర్యాదు చేశారు..

## ఫ్యూచర్ సిటీకి 30వేల ఎకరాలు, కొత్త బోర్డు, 90 పోస్టులు

- మొదటి పేజీ తరువాయి

పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మార్చి 12 నుంచి 27 వరకు బడ్జెట్, అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని కేబినెట్ లో నిర్ణయించారు. దీంతో పాటు అభివృద్ధికార్యక్రమాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేబినెట్ నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ వివరించారు.

నాగార్జున సాగర్ శ్రీశైలం రహదారి ప్రాంతాన్ని 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ తీర్చిదిద్దాలని కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు. ఫ్యూచర్ సిటీ కోసం కొత్త బోర్డు ఏర్పాటు, 90 పోస్టులు మంజూరు కు కేబినెట్ ఆమోదం తెలిపింది. కృష్ణా, గోదావరి నదీ జలాల అంశంపై ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎస్సీ వర్గీకరణపై చట్టం ,సుప్రీం తీర్పు రాగానే అమలు, ఉగాది నుంచి భూభారతి అమలు, యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహస్వామి బోర్డు ఏర్పాటు కేబినెట్ ఆమోదం తెలిపినట్లు మంత్రులు చెప్పారు.

రాష్ట్రంలో కొత్తగా 10వేల 950 విలేజ్ లెవెల్ ఆఫీసర్ పోస్టులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కొత్తరెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాలకు 217 పోస్టులు మంజూరు చేసింది. 10 జిల్లాల కోర్టులకు 55 పోస్టులు మంజూరుకు ఆమోదం తెలుపుతూ రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.


## ఎస్ఎల్బీసీలో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు కేరళ నుండి రెండు జాగిలాలు

- కేరళ నుండి ఆర్మీ హెలికాప్టర్లతో రెండు జాగిలాలను తీసుకొచ్చిన అధికారులు
- ఎనిమిది మంది చిక్కుకున్న ప్రాంతాలపై ప్రాథమిక అంచనాలు వేస్తున్న అధికారులు
- బురద, మట్టిని తొలగించేందుకు రంగంలోకి వాటర్ జెట్లు




హైదరాబాద్ పెన్ పవర్:ఎస్ఎల్బీసీ సొరంగంలో చిక్కుకుపోయిన ఎనిమిది మంది ఆచూకీని కనుగొనేందుకు కేరళ నుంచి ఆర్మీ హెలికాప్టర్ల ద్వారా రెండు క్యాడవర్ జాగిలాలను రప్పించారు. కేరళ ప్రత్యేక పోలీసు బృందం, జిల్లా కలెక్టర్ సంతోష్, విపత్తు నిర్వహణ అధికారులతో సమావేశమైంది. ఎనిమిది మంది ఉన్న ప్రాంతాలపై ప్రాథమిక అంచనాలు వేస్తున్నారు.ఎస్ఎల్బీసీ సొరంగంలో బురద, మట్టి పేరుకుపోవడంతో పరిస్థితులు క్లిష్టంగా మారాయి. వాటిని తొలగించేందుకు అధికారులు వాటర్ జెట్లను ఉపయోగిస్తున్నారు. సొరంగంలో ఎనిమిది మంది చిక్కుకొని పదమూడు రోజులు అవుతోంది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, ర్యాట్ హోల్ మైన్స్, హైడ్రా తదితర సంస్థలకు చెందిన నిపుణులు బురద తొలగింపు పనుల్లో నిమగ్నమయ్యారు.

# 'ఉత్తరం' ఉత్తదేనా?.. ఐదు జిల్లాల్లో కారు తకరారు




హైదరాబాద్ పెన్ పవర్: ఉత్తర తెలంగాణ ఉద్యమాల ఖిల్లా.. తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన ఐదు జిల్లాల్లో కారు పార్టీ తకరారు పడుతోంది. గులాబీ జెండా కనుమ రుగవుతోంది. గోదావరి తీరం వెంట నదీ ప్రవాహంలా సాగిన గులాబీ పార్టీ ఉనికిని కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల పరిధిలో 54 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 35 సీట్లను సొంతం చేసుకుంది. బీఆర్ఎస్ 12, బీజేపీ ఏడు స్థానాల్లో విజయం సాధించింది.

బీఆర్ఎస్ తరపున గెలిచిన నలుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. వారిలో పోచారం శ్రీనివాస్ రెడ్డి (బాన్సువాడ), తెల్లం వెంకటరావు (భద్రాచలం), కడియం శ్రీహరి(స్టేషన్ ఘన్ పూర్), సంజయ్ (స్టేషన్ ఘన్ పూర్) ఉన్నారు. ప్రస్తుతం ఆ పార్టీతో ఉన్నది కేవలం 8 మంది ఎమ్మెల్యేలు మాత్రమే. ఎంపీ ఎన్నికల్లో ఏడు స్థానాల్లో బీఆర్ఎస్ పోటీ చేసి ఒక్కటీ గెలుచుకోలేక పోయింది.

ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ స్థానాలను బీజేపీ గెలుచుకుంది. పెద్దపల్లి, ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్ లోక్ స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. ఆ తర్వాత క్రమంగా గులాబీ పార్టీ చతికిల పడిపోయింది. ఇటీవల నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ సెగ్మెంట్ పరిధిలోని గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. ఇక్కడి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థులను బరిలోకి దించలేదు.

ఈ రెండు ఎన్నికల్లో ఓటమి చెందడంతో పోటీ చేసి ఓడిపోవడం ఎందుకని భావించే అభ్యర్థులను నిలుపలేదనే టాక్ ఉంది. ఇక్కడి నుంచి బీజేపీ నుంచి బరిలోకి దిగిన అంజిరెడ్డి, మల్క కొమురయ్య విజయం సాధించారు. కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ బీఆర్ఎస్ టికెట్ కోసం ప్రయత్నించినా ఇవ్వలేదు. దీంతో ఆయన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు.

ఉత్థాన పతనం తెలంగాణ ఉద్యమ సమయంలో టీఆర్ఎస్ కు అండగా నిలిచిన ఉత్తర తెలంగాణ క్రమంగా ఆ పార్టీకి దూరమవుతోంది. ఏకగ్రీవాలతో స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటిన ఇందూరు దూరమైంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో 9 ఎమ్మెల్యే స్థానాలకు గాను కేవలం రెండింటినే గెలుచుకుంది. అందులోనూ బాన్సువాడ నుంచి విజయం సాధించిన పోచారంర శ్రీనివాస్ రెడ్డి పార్టీకి దూరమయ్యారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సిరిసిల్ల, కరీంనగర్, కోరుట్ల, హుజూరాబాద్, జగిత్యాల లలో బీఆర్ఎస్ గెలిచింది. ఇందులో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పార్టీకి దూరమయ్యారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్టేషన్ ఘన పూర్ నుంచి కడియం శ్రీహరి, జనగామ నుంచి పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం సాధించారు. వీరిలో పల్లా ఒక్కరే పార్టీలో మిగిలారు.

ఖమ్మం జిల్లాలో గెలిచిన ఒకే ఒక్క స్థానం భద్రాచలం. ఇక్కడి నుంచి గెలిచిన తెల్లం వెంకటరావు పార్టీకి దూరమయ్యారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆసిఫాబాద్, బోథ్ స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచింది. దీంతో ఐదు జిల్లాల్లో బీఆర్ఎస్ కు మిగిలింది కేవలం 8 మంది ఎమ్మెల్యేలే కావడం గమనార్హం.

**సోషల్ మీడియా పులేనా?**

పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం సోషల్ మీడియా పులిగా మారిపోయింది. ఇప్పటికిప్పుడు ఉప ఎన్నికలు వస్తే సత్తా చాటుతామంటున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాటలు నిజం కాబోవని ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో తేలిపోయిందనే విశ్లేషణలు మొదలయ్యాయి. బీజేపీ గెలుపుపై కాంగ్రెస్ స్పందన మరోలా ఉంది. బీఆర్ఎస్ లోపాయికారీ సహకారం వల్లనే బీజేపీ రెండు స్థానాలను గెలుచుకుందని, పార్ల మెంటు ఎన్నికల్లో అనుసరించిన వ్యూహాన్నే ఇక్కడా అమలు చేస్తోందని కాంగ్రెస్ అంటోంది.

**బీజేపీ వర్సెస్ కాంగ్రెస్సేనా?**

రాబోయే ఎన్నికలన్నీ బీజేపీ వర్సెస్ కాంగ్రెస్ గానే ఉండబోతున్నాయనే వాదన బలంగా వినిపిస్తోంది. ఇదే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి పలు మార్లు ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ పార్టీ లేదని చెప్పారు. కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి కూడా బీఆర్ఎస్ పార్టీయే లేదని కుండబద్దలు కొట్టారు. భవిష్యత్తులో ఉత్తర తెలంగాణ ఊపిరందిస్తేనే బీఆర్ఎస్ ఉనికి ఉంటుందనే వాదన కూడా ఉంది. కానీ పరిస్థితులు పూర్తిగా మారిపోతున్నాయి. ఉద్యమాల ఖిల్లా క్రమంగా కాషాయ జెండా వైపు ఒదిగిపోతుండటం గులాబీ శ్రేణులను కలవర పెడుతోంది.

# కల్వకుంట్ల కవితకు దొరల అహంకారం తగ్గలేదు



- ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో జోష్ లో ఉన్న బీజేపీ
- ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారన్న రాకేశ్ రెడ్డి
- బీజేపీని, ఈసీని విమర్శించే నేతలకు ఎన్నికల ఫలితాలు గుణపాఠమని వ్యాఖ్య

హైదరాబాద్ పెన్ పవర్:బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కవితకు ఇంకా దొరల అహంకారం తగ్గలేదని అన్నారు. తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిందని... రాష్ట్ర ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారనే విషయం ఎన్నికల ఫలితాలతో రుజువయిందని చెప్పారు. తరచూ బీజేపీని, ఎన్నికల సంఘాన్ని విమర్శించే నాయకులకు ఈ ఎన్నికలు గుణపాఠమని అన్నారు. ఈవీఎంలపై విమర్శలు గుప్పించే నేతలు... ఇప్పుడు బ్యాలెట్ పేపర్లతో జరిగిన ఎన్నికల ఫలితాలకు ఏం సమాధానం చెబుతారని ఎద్దేవా చేశారు. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో తెలంగాణలో బీజేపీ శ్రేణులు జోష్ లో ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. రాబోయే అన్ని ఎన్నికల్లో విజయం సాధించాలనే పట్టుదలతో శ్రేణులు ఉన్నాయి. ముఖ్యంగా త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని బీజేపీ నేతలు వ్యూహరచన చేస్తున్నారు.

# ఆపన్నులను ఆదుకునేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆపన్నులను ఆదుకునేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. విజయవాడ టీచర్స్ కాలనీలో ఎన్టీఆర్ ట్రస్ట్ భవన నిర్మాణానికి నారా భువనేశ్వరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ...ఇప్పటివరకూ హైదరాబాద్ నుంచి ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు వీలుగా విజయవాడలో ట్రస్ట్ ఏర్పాటు చేస్తున్నామని భువనేశ్వరి తెలిపారు.



### ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు సేవలు

28 ఏళ్ల క్రితం ఎన్టీఆర్ ట్రస్ట్ ను స్థాపించినప్పుడు చంద్రబాబు గారు మాకు ఒకటే మాట చెప్పారు. ప్రజాసేవే పరమావధిగా పనిచేయాలని సూచించారు. ఏ నమ్మకంతోనైతే ఆయన ఈ బాధ్యతలు అప్పగించారో వాటిని చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్నాము. మాటల్లో చెప్పింది చేసి చూపిస్తున్నాము. ట్రస్ట్ ద్వారా ఇన్ని సేవా కార్యక్రమాలు నిర్వర్తిస్తున్నానంటే అందుకు మా టీం సభ్యులే కారణం. వారి సహకారం వల్లే ఇది సాధ్యమైంది. అలాగే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా మేము పేదలకు సేవ చేస్తున్నామంటే అందుకు దాతల సహకారం మరువలేనిది. విరాళం ఎంతన్నది ముఖ్యం కాదు. పేదలకు అండగా నిలబడాలన్న ఆశయం ఎంతో గొప్పది. 2026 ఫిబ్రవరి నాటికి విజయవాడలో ట్రస్ట్ భవనం నిర్మాణం పూర్తి చేసి సేవలు ప్రారంభిస్తాము. ఈ ట్రస్ట్ భవనంలో ఆఫీస్, బ్లడ్ బ్యాంక్, తలసేమియా సెంటర్లు ఏర్పాటు చేస్తాము. ఇటీవల విజయవాడలో తలసేమియా బాధితుల సహాయార్థం నిర్వహించిన యుఫోరియా మ్యూజికల్ నైట్ కు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. ఆ స్పందన మాలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలనే ఉత్సాహాన్ని కలిగించింది.

### ప్రజాసేవ పరమావధిగా ఎన్టీఆర్ ట్రస్ట్ పనిచేస్తోంది

ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే పేదల ముఖాల్లో చిరునవ్వు. ఎన్టీఆర్ స్ఫూర్తితో, చంద్రబాబు గారి ఆలోచనలు, సహకారంతో ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. త్వరలో హైదరాబాద్, వైజాగ్, తిరుపతి, రాజమండ్రిలో కూడా తలసేమియా సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నాము. అవి 24 గంటలూ పనిచేస్తాయి. ట్రస్ట్ ద్వారా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి ఇప్పటి వరకూ 7,531 మందికి శిక్షణ అందించాము. 2,500 మందికి ఉద్యోగాలు కూడా వచ్చాయి. అలాగే కుప్పంలో 150 మంది మహిళలకు టైలరింగ్, జ్యూట్ బ్యాగ్ తయారీ, సిల్క్ దారంతో గాజుల తయారీ, చికెన్ కారీ ఎంబ్రాయిడరీ లో శిక్షణ ఇచ్చాము. చంద్రబాబు గారు మహిళలు ఆర్థికంగా పైకి రావాలి, వారి కాళ్లపై వాళ్లు నిలబడాలని ఎపుడూ చెబుతుంటారు. డ్వాక్రా ఏర్పాటుతో అది ఆచరణలో చేసి చూపించారు కూడా.

### ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, ఉపాధి కల్పన

ట్రస్ట్ ద్వారా సంజీవని ఆరోగ్య క్లీనిక్ లు నడుపుతున్నాము. ఈ క్లీనిక్స్ వల్ల ఒక లక్షా 60 వేల 290 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించాము. ఇందుకోసం రూ. 4 కోట్ల 2 లక్షల 50 వేలు ఖర్చు చేశాం. ట్రస్ట్ ద్వారా 14 వేల 56 హెల్త్ క్యాంప్స్ కూడా నిర్వహించాము. వీటి ద్వారా 20 లక్షలమందికి ప్రయోజనం కలిగింది. ఇందుకోసం రూ. 22.43 కోట్లు ఖర్చుయింది. ట్రస్ట్ ఆధ్వర్యంలో గండిపేటలో స్కూల్, మహిళఆ డిగ్రీ కాలేజ్ నిర్వహిస్తున్నాము. అందులో వచ్చిన లాభాలతో చల్లపల్లిలో స్కూలు నిర్వహిస్తున్నాము. పేద, తల్లిదండ్రులు లేని పిల్లలకు ఆ స్కూల్లో ఉచితంగా విద్య అందిస్తున్నాము. ఇందులో 2 వేల 20 మంది చదువుకుంటున్నారు. 6వ తరగతి నుంచి ఇంటర్ వరకూ చదువు చెప్తాము. చల్లపల్లి స్కూల్లో పిల్లల క్రమశిక్షణ చూస్తే నాకు ఎంతో సంతోషం కలుగుతుంది. పేదలు, తల్లిదండ్రులు లేని వారికి జీవితం విలువ బాగా తెలుస్తుంది. అందుకే వారంతా పట్టుదలతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు.

### విపత్తుల్లో ఆపన్నహస్తం

విపత్తుల సమయంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు సేవలు అందించాము. ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా స్వదేశానికి తీరుకొచ్చాం. కేరళలో వరదలు, హుద్ హుద్, తిత్లీ తుఫాన్, కర్నూలు వరదలు, విజయవాడ వరదల సమయంలో బాధితులకు ఎన్టీఆర్ ట్రస్ట్ అండగా నిలిచింది. ఉచితంగా మందులు, ఆహారం పంపిణీ చేయడం జరిగింది. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున న్యూట్రిఫుల్ యాప్ ను నిర్వహిస్తున్నాము. ఇందులో 16 మంది న్యూట్రిషనిస్టులు, డాక్టర్లు అందుబాటులో ఉంటారు. బీపీ, షుగర్, అధిక బరువు వంటి సమస్యలపై వీరు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తారు. ట్రస్ట్ ద్వారా స్త్రీ శక్తి కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నాము. మహిళలకు టైలరింగ్ లో శిక్షణ ఇవ్వడం ద్వారా 7 వేలమందికి పైగా మహిళలు ఆర్థిక ప్రయోజనం పొందారు. ఇందుకోసం రూ. 20 లక్షలు ఖర్చు చేశాము. అలాగే అన్ని దానాల్లో రక్తదానం గొప్పదంటారు. ట్రస్ట్ ద్వారా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశాము. అర్ధరాత్రి తలుపుతట్టినా రక్తం ఇచ్చేందుకు ముందుకొస్తున్న డోనర్లకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. తలసేమియా వ్యాధిగ్రస్థులకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. యుఫోరియా మ్యూజికల్ నైట్ వంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని నారా భువనేశ్వరి తెలిపారు.

### విరాళాలు అందించిన పలువురు దాతలు

ఎన్టీఆర్ ట్రస్ట్ భవన నిర్మాణ శంకుస్థాపన సందర్భంగా పలువురు దాతలు విరాళాలు అందించారు. ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాల్లో తాము భాగస్వాములు అవుతున్నందుకు గర్వంగా ఉందన్నారు. ట్రస్ట్ ద్వారా సేవలు ముందుకు తీసుకెళ్లేందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ నారా భువనేశ్వరి ధన్యవాదాలు తెలిపారు. శంకుస్థాపన కార్యక్రమానికి ముందు బెంజిసర్కిల్ లోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో భువనేశ్వరి ప్రత్యేక పూజలు చేశారు.

# మద్యం మత్తులో యువకుడి హత్య



**హైదరాబాద్ పెన్ పవర్:** చిలకలగూడ పిఎస్ పరిధిలో నగేష్ అనే యువకుడు హత్య కు గురయ్యాడు. స్నేహితుల మధ్య జరిగిన ఘర్షణలో నగేష్ ను చెక్క కర్రతో కొట్టి నర్సింగ్ హతమార్చినట్లు పోలీసులు తెలిపారు. బుధవారం రాత్రి తరుణి సూపర్ మార్కెట్ సమీపంలో పెళ్లి ఊరేగింపు జరుగుతున్న క్రమంలో బ్యాండ్ మేళం వాయించే నలుగురు యువకులు మద్యం సేవించారు. ఉప్పరబస్తీ ప్రాంతానికి చెందిన నాగేష్, నర్సింగ్ తో పాటు మరో ఇద్దరు స్నేహితులు మద్యం సేవించిన అనంతరం వారి మధ్య ఘర్షణ చోటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మాట మాట పెరగడంతో క్షణికావేశంలో నర్సింగ్ చెక్క కర్రతో నగేష్ పై దాడికి పాల్పడ్డాడు. నగేష్ తలకు తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిగా అతని గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఘటన స్థలికి చేరుకున్న పోలీసులు నగేష్ ను చంపిన నర్సింగ్ ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

# ఒక్క రూపాయి కూడా భారం వేసేది లేదు

**హైదరాబాద్ పెన్ పవర్:**అమరావతిలో ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకున్న భూములలో కొంతమేర అమ్మడం ద్వారా రాజధాని నిర్మిస్తామన్నారు మంత్రి నారాయణ...అంతే గానీ ప్రజలపై ఒక్క రూపాయి కూడా భారం వేసేది లేదని స్పష్టం చేశారు..అమరావతిపై మాజీ ముఖ్యమంత్రి జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారాయణ నెల్లూరులో మీడియా తో మాట్లాడారు....రాజధాని నిర్మాణానికి హడ్కో,ప్రపంచ బ్యాంకు,ఏఐఐబీ తో పాటు జర్మనీ బ్యాంకు నుంచి రుణాలు సేకరిస్తున్నట్లు మంత్రి తెలిపారు...రాజధానిపై ప్రతిపక్షాల మాటలు వినవద్దు...నమ్మవద్దని ప్రజలకు సూచించారు...రాజధాని అమరావతి సెల్ఫ్ ఫైనాన్సడ్ గా ఉండాలని సీఎం చెప్పారన్న మంత్రి....పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నమన్నారు..

.బడ్జెట్ లో అమరావతికి 6 వేల కోట్లు కేటాయించారని...అవసరమైతే ఇంకా నిధులు ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పినట్లు మంత్రి అన్నారు...

రాజధాని విషయంలో అంతా పారదర్శకంగా ఉంటామని...ఎలాంటి అవకతవకలు ఉండవని మరోసారి స్పష్టం చేశారు...ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం మాత్రమే టెండర్లు పిలిచి నిర్మాణాలు చేస్తున్నామని...గత ప్రభుత్వం మాదిరిగా నిధులు పక్క దారి పట్టించడం లేదని అన్నారు...217 చ.కి.మీ పరిధిలో పరిధిలో అంతర్జాతీయ ప్రమాణాలతో 5 వేల ఎకరాల్లో రాజధాని నిర్మాణం జరుగుతుందన్నారు...ఇప్పటికే 50 వేల కోట్ల పనులకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని. చెప్పుకొచ్చారు...1000 నుంచి 1200 ఎకరాల్లో అంతర్జాతీయ యూనివర్సిటీలు,పాఠశాలలు,పలు సంస్థలకు భూములు కేటాయించినట్లు మంత్రి నారాయణ తెలిపారు...

# అమెరికాలో కేశంపేట యువకుడు మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:**అమెరికాలోనీ మిల్వాంకివిస్కాన్సిన్ సిటీలో నివాసం ఉంటున్న రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోనీ కేశంపేట మండల కేంద్రానికి చెందిన గంప ప్రవీణ్ (27) బుధవారం తెల్లవారు జామున మృతి చెందాడు. ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లి అక్కడ ఎంఎస్ రెండవ సంవత్సరం చదువుతూ పార్ట్ టైంగా స్టోర్ లో జాబ్ చేస్తున్న ప్రవీణ్. మృతుడు నివాసం ఉండే ఇంటికి దగ్గర్లోని బీచ్ వద్ద గన్ తో కాల్చడంతో మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.



## సీఎం గాలి మాటలకు సమాధానం చెప్పాలా?

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపుపై కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి**

**హైదరాబాద్ పెన్ పవర్:**ఈ ఎన్నికల్లో పూర్తిగా ప్రజలు తమ అభిప్రాయాన్ని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గాలి మాటలకు సమాధానం ఇవ్వాల్సిన అవసరం, సంజాయిషీ చెప్పుకోవాల్సిన అవసరం నాకు లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. నా గురించి ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ ఇష్టారాజ్యంగా మాట్లాడిన తర్వాత తెలంగాణ ప్రజల తీర్పే.. కాంగ్రెస్ పార్టీకి, పాలనకు చెంపపెట్టులాంటిది. నాపై ఆరోపణలకు ప్రజలే సరైన జవాబు ఇచ్చారు. రైతులకు ఎకరాకు రూ.15 వేలు, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, ఆడబిడ్డలకు నెలకు రూ.2,500, దళితులకు రూ.12 లక్షలు, ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతున్నాను. జీవో 317 కారణంగా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు.

## ఎస్ఎల్బీసీ ఘటన
## నిజాలను దాచిన రాష్ట్ర ప్రభుత్వం
## కేటీఆర్ ఆరోపణ

**హైదరాబాద్ పెన్ పవర్:** ఎస్ ఎల్ బి సి టన్నల్లో ప్రమాదం జరుగుతుందని ముందే తెలిసిన ప్రభుత్వం నిజాలను దాచి ఉంచిందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఎల్ బి సి టన్నెల్ ప్రమాదం జరుగుతుందని ముందే రెండు నివేదికలు హెచ్చరించిన ప్రభుత్వం పట్టించుకోలేదు. కార్మికుల ప్రాణాలను ఘనంగా పెట్టి నిర్లక్ష్య ధోరణితో ప్రభుత్వం ముందుకు పోయింది. పనులు జరుగుతున్న ప్రాంతాన్ని రెడ్ జోన్ గా ప్రకటిస్తూ గతంలో రెండు నివేదికలు ప్రభుత్వం వద్ద ఉన్న కేవలం కమిషన్ల కోసమే పనులను నిర్వహించింది. ఆ నివేదికలలో చెప్పిన తీరుగానే రెడ్జో ప్రాంతంలోనే ప్రమాదం జరిగింది. ఎనిమిది కుటుంబాల జీవితాలు చిన్న భిన్నమయ్యాయి. వేలకోట్ల ప్రజాధనం వృధా అయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మొత్తం క్యాబినెట్ ఈ ప్రమాదానికి బాధ్యత వహించాలి. ఈ రెండు నివేదికల అంశం పైన స్పష్టతను ఇవ్వాలి. హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో దర్యాప్తు జరిపించాలి. ప్రాణాలు కోల్పోయిన ఎనిమిది కుటుంబాలతో పాటు రాష్ట్ర ప్రజల తరఫున ఈ అంశం పైన పూర్తి వివరాలు విడుదల చేసి ప్రమాదానికి బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు.

## రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న తెలంగాణ వాసులకు
### రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్



**హైదరాబాద్ పెన్ పవర్:**ఉగాది నాటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రకటించింది ఆ క్రమంలో కొత్త రేషన్ కార్డు నమూనాను సీఎం రేవంత్ రెడ్డి ఫైనల్ చేశారు లేత నీలి రంగులో ఈ కొత్త రేషన్ కార్డును తయారు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఉన్నత ఆధికారులను ఆదేశించారు. అలాగే రేషన్ కార్డుపై సీఎం రేవంత్ రెడ్డితో పాటు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలు ఉండే విధంగా రేషన్ కార్డు నమూనాని ఖరారు చేశారు.ఇక రేషన్ కార్డుపై ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు ఇప్పటికే రేషన్ కార్డులు ఉన్న వారికి కూడా కొత్త కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 80 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి వారందరికీ కూడా కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు

# ఎమ్మెల్సీ ఫలితాలను నైతికంగా విజయం నాదే



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎమ్మెల్సీ ఫలితాలను నైతికంగా విజయం తనదేనని పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. తాను నామినేషన్ వేసినప్పటి నుండి కాంగ్రెస్ నాయకులు తనకు ఫోన్ చేసి నామినేషన్ విత్ డ్రా చేసుకోవాలని ఒత్తిడి తీసుకొచ్చారని అన్నారు. అలాంటి ఒత్తిళ్లకు తలవంచకుండా పోటీలో ఉన్నందుకు తన మీద కుట్రపూరితంగానే బిజెపి కాంగ్రెస్ లు తమ ఓటర్ల వద్దకు వెళ్లి ప్రలోభాల గురిచేసి డబ్బుతో వారి ఓట్లను కొనుగోలు చేసిందని కాంగ్రెస్ పార్టీలోని ముఖ్య నాయకులు ట్రస్మా సంఘం నేతలకు ఫోన్ చేసి భయభ్రాంతులకు గురిచేసి తమకు పడే ఓట్లను వారి వైపుకు తిప్పుకున్నారని అన్నారు. జాతీయ పార్టీలను చెప్పుకొని ఓటుకు నోటు ఇచ్చి కొనడం సరైన పద్ధతి కాదని దీనికి ఎలక్షన్లు ఎందుకు నిర్వహించాలని ప్రభుత్వమే నేరుగా ఎమ్మెల్సీ పదవులను అగ్రస్ పెడితే కనీసం ప్రభుత్వానికి ఇంత డబ్బులను సమకూరుతాయి అని అన్నారు. ఎలక్షన్ కమిషన్ ఇప్పటికైనా స్పందించి గూగుల్ పే,ఫోన్ పే ల ద్వారా జరిగిన ట్రాన్సక్షన్లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏది ఏమైనా నైతిక విజయం మాదేనని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా విజయం సాధించిన బిజెపి అభ్యర్థి అంజి రెడ్డికి కంగ్రాజులేషన్ తెలియజేస్తూ కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను పరిష్కరించి వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెగ్యులరైజ్ చేయాలని మరియు కస్తూరిబా గురుకులాలలో పనిచేసే కాంటాక్ట్ టీచర్లకు సమాన పనికి సమాన వేతనం ఉద్యోగ భద్రత కల్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి వారికి హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ లు వర్తింప చేయాలని వారి సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని అన్నారు. పట్టభద్రుల ఎలక్షన్లు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని తాను ప్రతి సమస్యపై తన గలాని వినిపిస్తానని పట్టభద్రులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తానని అన్నారు. తాను ప్రజల పక్షవాదినని ప్రజలతో మమేకమై ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు.

# స్త్రీ-పురుష సమానత్వంకై పోరాడాలి!




**భద్రాద్రి కొత్తగూడెం పెన్ పవర్:** పాల్వంచ మండలం రెడ్డిగూడెం గ్రామంలో పిఓడబ్ల్యూ మండల నాయకురాలు జ్యోతి అధ్యక్షతన గ్రూప్ మీటింగులు నిర్వహించడం జరిగింది. మార్చి 8 శ్రామిక మహిళా పోరాట దినం సందర్భంగా పీవోడబ్ల్యూ పిలుపు కార్యక్రమంలో భాగంగా పీవోడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు కామ్రేడ్ వీరమళ్ళ ఉమ రెడ్డిగూడెం గ్రామంలో జరిగిన గ్రూప్ మీటింగులనుద్దేశించి మాట్లాడుతూ. మార్చి 8 శ్రామిక మహిళల పోరాట దినం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రదర్శనలు, ధర్నాలు, సదస్సులు నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు. స్త్రీ-పురుష సమానత్వంకై పోరాడాలని, ఆధిపత్య పితృస్వామ్య భావజాలాన్ని వ్యతిరేకించాలని, సమాన పనికి - సమాన వేతనంకై ఉద్యమించాలని, కగార్ పేరుతో ఆదివాసీ మహిళలపై జరుగుతున్న మారణకాండను తక్షణమే ఆపాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే అమలుకై ఉద్యమించాలని పీవోడబ్ల్యూ పిలుపునిస్తోందన్నారు.స్త్రీ,ఆర్థికంగా రాజకీయంగా సాంఘికంగా సాంస్కృతికంగా అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణించాలని అప్పుడే,స్త్రీ జాతి అభివృద్ధి వైపు ప్రయాణిస్తుందని అన్నారు.

కానీ పాలక ప్రభుత్వాలు మహిళలను ఆట బొమ్మల చూస్తున్నారే,తప్ప వారి హక్కులను పూర్తిగా హరిస్తూ పురుష ఆధిపత్య భావజాలంతో స్త్రీ ని వంటింటి కుందేలుగా బంధిస్తున్నారని తన ఆవేదన వ్యక్తం చేశారు.

అంగన్వాడీ కార్యర్తల సమస్యలను, నర్సుల సమస్యలను, మున్సిపల్ వర్కర్ల సమస్యలను, పాకి పనిచేసే మహిళల సమస్యలను, భవన నిర్మాణ రంగంలోని మహిళల సమస్యలను, ఇతర అన్ని రంగాలలో పనిచేస్తున్న మహిళల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని, అందుకోసం ప్రతి ఒక్క మహిళ పోరాటంలో భాగస్వాములు కావాలన్నారు.మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా, గృహ హింసలకు వ్యతిరేకంగా, వరకట్నపు వేధింపులకు వ్యతిరేకంగా, ఇతర అన్ని రకాల హింసలకు వ్యతిరేకంగా, ఇతర కుల, వర్గ, జెండర్కు వ్యతిరేకంగా నిత్యం పోరాడాలన్నారు. దశాబ్దాలుగా శ్రామిక మహిళలు పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి మార్చి '8'ని పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) రాష్ట్ర నాయకురాలు వీరమళ్ళ ఉమ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లోబుడిగం కొమరమ్మ కళ్లెం పద్మమ్మ సోమ కలమ్మ దార పద్మ జక్కుల గంగమ్మ జక్కుల శైలజ మడవి గంగా విడమి సుజాత బుర్ర జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఊపిరి ఆడడం లేదు

**భద్రాద్రి కొత్తగూడెం: పెన్ పవర్:** సింగరేణి ఉపరితల గనుల బొగ్గుచూర, బి టి పి ఎస్ బూడిద వలన మణుగూరులో మండలం లో గాలి విపరీతంగా కాలుష్యమైంది వాతావరణంలో కాలుష్యం విస్తృతంగా ఆవరించింది విపరీతమైన కాలుష్యం వలన వృద్ధులకు పిల్లలకు అనారోగ్యంతో బాధపడుతున్నారు వారికి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది వాతావరణ కాలుష్యం విపరీతంగా పెరిగింది తీవ్ర కాలుష్యం కారణంగా కళ్ళు మండుతున్నాయి విపరీతంగా కాలుష్యం, పొగ కారణంగా ప్రజలకు ఊపిరావడం లేదు జ్వరన పడిన ప్రజలు ఆస్పత్రులలో టెస్టులు చేయించుకోగా ఎక్కువమందికి ఊపిరితిత్తులు ఊపిరితిత్తుల సమస్యలు బయటపడుతున్నాయి మణుగూరు ఉపరితల గనుల నుండి భద్రాద్రి పవర్ ప్లాంట్ రోజుకు 16,000 టన్నుల బొగ్గును సరఫరా చేస్తున్నారు రహదారులు వెంబడి జారి పడిన బొగ్గు పెల్లలు నుజ్జు నుజ్జు గా మారుతుంది విపరీతమైన బొగ్గుచూర దుమ్ము గాలి లో కలుస్తుంది ప్రధాన రహదారి ఇరువైపు ల ఉన్న పచ్చని చెట్లు నల్లగా మారిపోయాయి పచ్చదనం లేక పకృతి విలవిల ఆడుతుంది సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 10:00 వరకు విపరీతమైన దుమ్ము బొగ్గు చూర గాలిలో కలుస్తుంది వాతావరణం లో కలవడం వలన సాయంత్రం వేళలో ఆ రహదారిపై ప్రయాణించాలంటే ప్రయాణికులకు ఆయా ప్రాంతాల ప్రజలకు ఊపిరాడకుండా అవుతుంది దట్టంగా గాలిలో ఉన్న కాలుష్యం కారణంగా ఎదుటి గా వచ్చే వాహనం కూడా కనిపించడం లేదు దాంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ప్రధానంగా గాంధీనగర్ కాళీమాత ఏరియా భగత్ సింగ్ నగర్ శేషగిరి నగర్ రాజుపేట బాపన కుంట చెరువు ముందు సింగారం జి ఎం సింగారం రాంనగర్ అరుంధతి నగర్ తదితర ప్రాంతాలలో ప్రజలు దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారు భద్రాద్రి పవర్ ప్లాంట్ ప్రభావిత గ్రామాలైన చిన్నరావి గూడెం సీతారాంపురం దమ్మక్కపేట సాంబాయిగూడెం గ్రామాలలో విపరీతమైన బూడిద గ్రామాలలో ఆవరిస్తుంది పెరట్లో పెంచుకునే మొక్కల నుండి వాకిళ్ళలో విపరీతమైన బూడిద వర్షం కురుస్తుంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు సింగరేణి ఉపరితల గనులు భద్రాద్రి పవర్ ప్లాంట్ కారణంగా మణుగూరు మున్సిపాలిటీ,మండలంలోని ప్రజలు తీవ్ర కాలుష్య ప్రభావానికి గురవుతున్నారు ఓబి బొగ్గు బ్లాస్టింగ్ సందర్భంగా సరేనా నిబంధనలు పాటించకపోవడంతో విపరీతమైన దుమ్ము బొగ్గు చూర వాతావరణంలో కలుస్తుంది ఓసి టు లో కోల్ క్రషర్ మిషన్ లో వాటర్ ఉపయోగించినీ కారణంగా విపరీతమైన బొగ్గుచూర గాలలో కలుస్తుంది దీని కారణంగా పగిడేరు పంచాయతీలోని శాంతినగర్ గొల్ల కొత్తూరు గ్రామాలు లో గాలి కాలుష్యమై అనారోగ్య పాలవుతున్నారు ఆక్సిజన్ తగ్గి కార్బన్డయాక్సైడ్ అధికం అవుతుందని పర్యావరణ శాస్త్రవేత్తలు ప్రేమికులు ఆరోపిస్తున్నారు. ఇలానే కొనసాగితే మణుగూరు ఏరియాలో తీవ్ర గాలి కాలుష్యం ఏర్పడే అవకాశం ఉందని వెంటనే భద్రాద్రి పవర్ ప్లాంట్ యాజమాన్యం సింగరేణి యాజమాన్యం కాలుష్య నివారణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు గ్రామీణ ప్రాంతాలలో నీళ్లను చల్లి దుమ్ము లేవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని లేనిచో ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రజలు ప్రజా సంఘాలు పేర్కొన్నారు.

## పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనఖీ చేసిన కలెక్టర్.



**జయశంకర్ భూపాలపల్లి, పెన్ పవర్:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియేట్ పరీక్ష కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించి, విద్యార్థుల హాజరు శాతం గురించి చీఫ్ సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకు న్నారు. సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగా పరీక్ష నిర్వహించాలని, నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా లేదా పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, అత్యవసర వైద్య సేవల కేంద్రం ఏర్పాటు, మరుగుదొడ్లు, కళాశాలలో ఎలాంటి వ్యర్థాలు లేకుండా పరిశు భ్రంగా ఉండాలని సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను పోలీసు బందోబస్తు మధ్య క్లోస్డ్ వాహనంలో నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీసుకు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించకూడదని, నిశిత పరిశీలనతో విద్యార్థులను అనుమతించాలని స్పష్టం చేశారు. వైద్య సేవల కేంద్రాన్ని పరిశీలించి మందులను పరిశీలించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యార్థులు ఏదేని అస్వస్థతకు గురైతే తక్షణ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఈస్ట్ జోన్ డీసీపీ కార్యాలయం నూతన బిల్డింగ్ ప్రారంభోత్సవం

**హైదరాబాద్: పెన్ పవర్:** హైదరాబాద్ ఈస్ట్ జోన్ డీసీపీ కార్యాలయన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కాలే వెంకటేష్, హైదరాబాద్ సీపీ సీవి ఆనంద్ గురువారం ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ డిసిపి ఈస్ట్ జోన్ కార్యాలయం ప్రారంభం కావడం సంతోషకారం. పోలీస్ స్టేషన్స్ కొన్ని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి.. సీఎం సహాయంతో ముందుకెళ్తున్నాం. 25కు పైగా బిల్డింగ్స్ నిధులు సంక్షన్ అయ్యి ఉన్నాయి..

వాటిని కూడా అభివృద్ధి చేసుకుందాం. ప్రభుత్వం శాంతిభద్రతల మీద ప్రియార్టీ ఇస్తున్నారు. ప్రభుత్వంలో మొదటిది పోలీసు డిపార్ట్మెంట్ అని ప్రభుత్వం చెబుతుందని అన్నారు. బిల్డింగ్ అన్ని పనులకు సహకరిస్తాం. అంబేర్పేట్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రభుత్వ కార్యాలయాలు, కాలేజీలు ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నాం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాలు ఏర్పాటు చెయ్యాలనుకుంటున్నమ్. స్థలం చూయించండి.. అభివృద్ధి కి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.

## ఏసీబీ వలలో విద్యుత్ ఏడీ

**యాదాద్రి పెన్ పవర్:** చౌటుప్పల్ లో విద్యుత్ ఏడీ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు జరిపారు. ఒక రైతు నుంచి 70 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా అధికారి శ్యాం ప్రసాద్ ను పట్టుకున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ ఏసీబీ బృందం సోదాలు కొనసాగించింది.

## కాళేశ్వరం గోదావరి జలాలు అందించాలని కాలువలో తుంగతుర్తి రైతులు నిరసన

**తుంగతుర్తి పెన్ పవర్:** ఎస్ఆర్ఎస్పీ కాలువల ద్వారా కాళేశ్వరం గోదావరి జలాలు అందజేసి రైతులను ఆదుకోవాలని తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతులు గురువారం కాలువ లో నిరసన వ్యక్తం చేశారు. కేసీఆర్ గారు వున్నప్పుడు బ్రహ్మాండంగా నీరు వచ్చినాయి, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది నీళ్ల కరువు వచ్చి చస్తున్నాం. సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయి.., మమ్ముల్ని ఎవరూ పట్టించుకోవడం లేదు... మాకు ఆత్మహత్య తప్ప మరో దారి కనిపించడం లేదు, మా రైతులను ఎప్పుడూ కనిపెడుతావో రేవంత్ రెడ్డి నీ దయ అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు

## దర్గా హటావో.. వేములవాడ బచావో

**రాజన్న సిరిసిల్ల పెన్ పవర్:** వేములవాడ రాజరాజేశ్వర స్వామి హుండీలో విచిత్ర చీట్టీలు లభ్యం అయ్యాయి. దర్గా హఠావో... వేములవాడ బచావ్... అంటూ భక్తులు చీటీలు రాసి హుండీలో వేసారు. హుండీ లెక్కింపు లో చీటీలు బయటపడ్డాయి. వాటిని ఎప్పటికప్పుడు ఆలయసిబ్బంది గమనిస్తూ తీసి వేస్తున్నారు.

## సాగర్ లో పడిపోతున్న నీటిమట్టం

**నల్లగొండ పెన్ పవర్:** నాగార్జునసాగర్ రిజర్వాయర్ లో నీటిమట్టాలు అంతకంతకు పడిపోతున్నాయి. -వేసవి రాకముందే డ్యాం నీటి నిల్వ సామర్థ్యం భారీగా పడిపోయింది. ప్రాజెక్టు నీటి మట్టం: 526 టబీ/ 590 ఫీట్లు. డ్యామ్ నీటినిల్వ సామర్థ్యం: 160.4430 ఎ.ఆ/ 312 టీఎంసీ. సాగర్ కుడి కాల్వ ద్వారా: 8023 క్యూసెక్కులు. ఎడమ కాలువ ద్వారా: 8541 క్యూసెక్కులు.ఎల్ఎల్బీసీ ద్వారా హైదరాబాద్ కు తాగునీరు: 1350 క్యూసెక్కులు. వరద కాలువ ద్వారా: 280 క్యూసెక్కులు విడుదల అవుతున్నాయి.

## అరుదయిన పిల్లి జాతి జంతువు లభ్యం

**సూర్యాపేట పెన్ పవర్:** హుజుర్నగర్ పట్టణం లో రెయిన్ బో కాలనీలో ఓ ఇంట్లో అరుదైన పిల్లి జాతి జంతువు లభ్యం అయింది. గురువారం తెల్లవారి జామున ఇంట్లో కుక్క అరవడంతో ఇంటి యజమాని షేక్ రఫీ నిద్ర లేచాడు. అరుదైనా జంతువుని చూసి కుక్కలు అరవడంతో భయంతో ఆ జంతువు మామిడి చెట్టు ఎక్కింది. భయం తో ఉదయం నుంచి చెట్టుపైన ఉండిపోయింది. స్థానికులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. ఈ సందర్భంగా ఫారెస్టు ఆఫీసర్ మాట్లాడుతూ ఇది పిల్లి జాతి రకం కి చెందినది. దీని వల్ల మనుషులకి ఎటువంటి హాని ఉండదు. ఉదయం నుంచి చెట్టు మీదనే ఉంది. ఈ జంతువు రాత్రి సమయంలో బయట సంచారం చేస్తుంది. దీనిని పట్టుకోవాలని ప్రయత్నం చేస్తే హార్ట్ బీట్ పెరిగే అవకాశం ఉంది. హార్ట్ బీట్ పెరిగితే చనిపోయే ప్రమాదం ఉందని అన్నారు. మనుషులు తిరిగే ప్రదేశం లో ఇది ఉండదు. అడవులలో ఉండి జీవిస్తుంది. దీనిని చూసి బయపడవలిసిన అవసరం లేదని అన్నారు.

## పెంపుడు కుక్క మృతితో మంత్రి సురేఖ కన్నీటి పర్యంతరం

**హైదరాబాద్ పెన్ పవర్:**అల్లారు ముద్దు చూసుకున్న హ్యాపీ(పెంపుడు కుక్క) ఆకస్మిక మరణంతో మంత్రి కొండా సురేఖ కన్నీరుమున్నీరైయారు. గుండెపోటుతో చనిపోయిన తన హ్యాపీకి తీరని బాధలోనూ ఘనంగా అంతిమ సంస్కారాలు నిర్వహించారు. హ్యాపీ హఠాన్మరణంతో సురేఖ కుటుంబీకులు, సిబ్బంది కన్నీటి పర్యంతం అయ్యారు.గత కొన్నాళ్ళుగా హ్యాపీతో మధుర అనుభూతులను మంత్రి సురేఖ, స్టాఫ్ పంచుకున్నారు.

## కరీంనగర్ జిల్లాలో ప్రేమ జంట ఆత్మహత్య




**కరీంనగర్: పెన్ పవర్:** చొప్పదండి మండలం చిట్యాలపల్లికి చెందిన అరుణ్ కుమార్ (24), అదే మండలం భూపాలపట్నంకు చెందిన అలేఖ్య (21) గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. అయితే తమ పెళ్లికి కుటుంబ సభ్యులు ఒప్పుకోరేమో అని భయంతో క్షణికావేశంలో తన స్నేహితుని గదిలో ఊరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.
స్థానికుల సమాచారంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చేయి జారిన సిట్టింగ్ సీటు:

**హైదరాబాద్ పెన్ పవర్:**కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిగ్ షాక్ తగిలింది తాజాగా జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ తుడిచిపెట్టుకు పోయింది. అందులో సిట్టింగ్ స్థానం కోల్పోవడం రేవంత్ సీటుకు ఎసరు తెచ్చేలా ఉంది.
దేశ వ్యాప్తంగానే కాకుండా తెలంగాణలో కూడా రేవంత్ రెడ్డి సర్కారు పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తోన్న ప్రజలు మాత్రం కాంగ్రెస్ పార్టీని నమ్మడం లేదు. తాజాగా జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒక్కంటే ఒక్క సీటు కూడా అధికార పార్టీ కైవసం చేసుకోలేక పోయింది. ఇక బీఆర్ఎస్ ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నా, ఆ పార్టీ ఓటర్లు.. కాంగ్రెస్ పార్టీని నమ్మడం లేదనే విషయం స్పష్టమైంది. ఇక తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్ఠాత్మకం తీసుకున్న ఈ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్స్, ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీని ఛీ కొట్టారనే చెప్పాలి.
ఉమ్మడి కరీంనగర్–ఆదిలాబాద్–నిజామాబాద్–మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఈ స్థానాన్ని భారతీయ జనతా పార్టీ దక్కించుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిపై బీజేపీ అభ్యర్థి విజయ బావుటా ఎగరేసారు. ఇది అధికార కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ సీటు కావడంతో విమర్శలు ఎదుర్కొంటోంది.
ఆరేళ్ల క్రితం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నెగ్గిన కాంగ్రెస్‌కు ఇప్పుడు అధికారంలో ఉన్నా ఎదురుదెబ్బ తగిలింది. సిటింగ్ స్థానం కావడం.. రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉన్నందున తప్పనిసరిగా గెలిచి తీరాలని అధిష్ఠానం పీసీసీకి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేసినా చివరికి ఓటమి తప్పలేదు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, ఉద్యోగాల భర్తీ వంటి అంశాలను పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు ఓటర్ల దగ్గరకు వెళ్లి చెప్పినా ఫలితం లేక పోయింది.దీంతో సీఎం రేవంత్ కు కష్టకాలం మొదలైందనే చెప్పాలి. దీంతో ఆయన పై అసమ్మతి నేతలు ఒక్కొక్కరుగా తిరుగుబాటు చేయడానికి రెడీగా ఉన్నారు. ఇప్పటికే పక్క పార్టీ నుంచి వచ్చిన ప్యారషూట్ నేత అయిన రేవంత్ కు సీఎం కట్టబెట్టడం పై పార్టీని ఎంతో కాలంగా నమ్ముకున్న నేతలకు మింగుడు పడటం లేదు. అయితే అధిష్ఠానం వద్ద రేవంత్ రెడ్డి పలుకుబడి ఉండటం వలన ఏమి అనలేకపోయారు. అయితే పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 14 నెలల తర్వాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారంలో ఉండి కాంగ్రెస్ పార్టీ బొక్క బోర్లా పడటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కౌంట్ డౌన్ మొదలైందనే కామెంట్స్ రాజకీయంగా వినబడుతున్నాయి.

# ఎస్ఎల్బీసీ టన్నెల్ ఘటన రంగంలోకి కెడవర్ డాగ్స్

**మహబూబ్ నగర్: పెన్ పవర్:**శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్లో చిక్కు కుపోయిన కార్మికులను రక్షించేం దుకు రెండు వారాలుగా అనేక ఏజన్సీలు నిరంతరం శ్రమి స్తున్నా యి.మనుషులు చిక్కుకున్న ప్రదేశం మొత్తం బురద, శిథిలాలతో నిండి పోవడంతో అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నా రు. అందులో భాగంగానే నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్– కేరళ ఎస్డీఆర్ఎఫ్ ను కెడవర్ డాగ్స్ ను పంపాలని కోరింది.
కెడవర్ డాగ్స్ బ అనేవి శిక్షణ పొందిన శు నకాలు. ఇవి మానవ అవశేషాలను గుర్తిస్తాయి. 14 రోజుల క్రితం శిథిలాల కిందట చిక్కుకున్న శ్రామికులు బ్రతికుండ టం దాదాపు అసాధ్యం అనే భావి స్తున్నారు. ఈ కడావర్ డాగ్స్ మనిషి వాసనను గుర్తించి వారి అవశేషాలను పసిగట్టగలుగు తాయి. మామూలు పోలీస్ డాగ్స్.. మనుషుల వాసనను పసిగడతా యి, కానీ కాడావర్ డాగ్స్ ప్రత్యకం గా డీకంపోజ్ అవుతున్న బాడీలను గుర్తించడానికి ఉపయోగిస్తారు. ఇవి దాదాపు 95శాతం వరకూ మృత దేహాలను గుర్తించగలుగుతాయి. గాలిలో నుంచి వచ్చే డీకంపోజింగ్ స్మెల్ ను గుర్తించి ఆ దిశగా వెళ్లగ లుగుతాయి. కుక్కలు మనుషుల కన్నా దాదాపు 40రెట్లు ఎక్కువగా వాసనలను పసిగెట్టగలుగుతాయి. డ్రగ్స్, బాంబ్స్, వివిధ రకాల వస్తు వుల నుంచి వచ్చే వాసనలను మామూలు కుక్కలు పసిగట్టగలుగు తాయి. ప్రత్యేకంగా మృతదేహాలను గుర్తించడంలో నైపుణ్యం ఉన్న ఈ కుక్కలు మాత్రం డెడ్ బాడీలను పసిగట్టగలుగుతాయి.
ఎస్ఎల్బీసీ టన్నెల్లో కొనసాగు తు న్న సహాయక చర్యలు చివరిద శకు వచ్చాయి. ప్రమాదం జరిగిన ప్రాంతంలో ఉన్న శిథిలాల నుంచి మట్టి, బురదను బయటకు పంపి చడం కోసం ప్రత్యేకంగా కన్వేయర్ బెల్టును సిద్ధం చేశారు. ప్రస్తుతం లోపల నుంచి మట్టిని బయటకు పంపుతున్నారు. శ్రీశైలం జలాశ యం నుంచి నల్గొండ జిల్లాకు నీటిని తరలించడానికి తవ్వుతున్న ఈ టన్నెల్లో 14 కిలోమీటర్ల లోపల ప్రమాదం జరిగింది. ప్రస్తుతం 13.8 కిలోమీటర్ల వరకూ వెళ్లడానికి కుదురుతోంది. ఓ వంద మీటర్ల పరిధిలోనే టన్నెల్లో చిక్కుకున్న 8 మంది ఉంటారని భావిస్తున్నారు. ఆ శిథిలాలను తొలగించే పని ప్రస్తుతం సాగుతోంది.

# నిజాం షుగర్ ఫ్యాక్టరీ భూములను ఇతర అవసరాలకు మళ్లించ కూడదు

**జగిత్యాల, పెన్ పవర్:**
రాష్ట్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలు నశించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జీ డా. భోగ శ్రావణి ఆన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ రైతు,విద్యార్థి వ్యతిరేక విధానానికి నిరసనగా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని గురువారం స్థానిక తాహసిల్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా డాక్టర్ భోగ శ్రావణి మా ట్లాడుతూ జవహర్ నవోదయ విద్యాలయా న్ని అడ్డుకుంటున్న మాజీ మంత్రివర్యులు బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి, ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాలకు విద్యా పరంగా ప్రయోజనం కలిగేలా జవహర్ నవోదయ విద్యాలయాన్ని జక్రాన్‌పల్లి మండలం కలీగోట్ వద్ద భూకేటాయింపు జరగాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురిజిల్లా కలెక్టర్ ని కోరినట్లు తెలిపారు. అయితే మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి , బోధన్ షుగర్ ఫ్యాక్టరీకు చెందిన కేవలం 8 ఎకరాల భూమిలో జవహర్ నవోదయ విద్యాలయా న్ని నిర్మాణం జరపాలని ప్రతిపాదనలు పంపించారన్నారు.నవోదయ విద్యాలయ స్థాపనకు కనీసం 30 ఎకరాల భూమి అవసరం ఉండగా, కేవలం 8 ఎకరాలు మాత్రమే ఇచ్చి, విద్యాలయ ఆమోదానికి అడ్డుతగిలే సుదర్శన్ రెడ్డి నవోదయ విద్యాలయం శాంక్షన్ కాకుండా అభివృద్ధికి నిరంతరం అడ్డుపడుతున్నారన్నారు.
అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ గురించి కమిటీ వేయడం జరిగింది కానీ అప్పుడు కూడా ఏమి చేయలేని పరిస్థితి మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో కమిటీ వేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక వెంటనే పునరుద్ధరణ చేపడతామని చెప్పి దొంగ హామీలు ఇచ్చి ఇప్పుడు ఉన్నటువంటి కొంతమంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలే బుద్ధి తక్కువగా వ్యవహరిస్తున్నారన్నారు.
ప్రైవేట్ మరియు గవర్నమెంట్ ఉమ్మడి ఆధీనంలో ఉన్నటు వంటి నిజాం షుగర్ ఫ్యాక్టరీ భూములను ఏ విధంగా నవోదయ స్కూల్ కి కేటాయిస్తారని, వాళ్లు బుద్ధి తెచ్చుకొని ఆలోచించాలన్నారు. నిజం షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని అబద్ధపు హామీలు ఇచ్చి కేంద్ర బిందువు అయిన షుగర్ ఫ్యాక్టరీ బోధన్ షుగర్ ఫ్యాక్టరీ కి ఎసరు పెట్టారు దాని సబ్ సెంటర్ అయినా ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పరిస్థితి కూడా అంతే అని చెప్పక తప్పదు. జగిత్యాల జిల్లాలో ఉన్నటువంటి కాంగ్రెస్ నాయకులు మరి ముఖ్యంగా మంత్రి శ్రీధర్ బాబు కమిటీలో ఉన్నటువంటి నాయకులు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని వాళ్ల చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి నిజాం షుగర్ ఫ్యాక్టరీలు ఎప్పుడు పున ప్రారంభిస్తారని చెప్పాలన్నారు. అదేవిధంగా నవోదయ విద్యాలయానికి వెంటనే స్థలాన్ని కేటాయించాలి లేకపోతే ఈ అసమర్థపు పాలన చేస్తున్నటువంటి సీఎం రేవంత్ రెడ్డి గద్దె దిగిపోవాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.ఆనంతరం జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు, విద్యా సంస్థలు మంజూరు చేస్తోంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అసత్య ప్రచారాలు చేస్తూ, రాష్ట్ర అభివృద్ధిని సంకుచిత ఆలోచనలతో అడ్డుకుంటో ందన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నలువల తిరుపతి, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివం, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్,బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్,పిల్లి శ్రీనివాస్, జగిత్యాల్ నియోజకవర్గం మరియు ధర్మపురి నియోజకవర్గ మండల అధ్యక్షులు,జిల్లా మండల పదాధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.